విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

మంగళవారం 01 ఏప్రిల్ 2025   8 పేజీలు

ముప్పాళ్ళ మందిరంలో
ఉగాది వేడుకలు

విశాలాంధ్ర-తాడికొండ: పొన్నెకల్లు గ్రామ శ్రీశ్రీశ్రీ ముప్పాళ్ళ శ్రీకృష్ణ అవధూత ధ్యాన మందిరంలో 118వ ఉగాది వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముప్పాళ్ళ ప్రసాద్ అతిధులను వేదిక పైకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి మాజీ రిటైర్డ్ ఐ.ఆర్.ఎస్ అధికారి ముప్పాళ్ళ మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా కేంద్ర ప్రభుత్వ -మిగతా 2 లో ...

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని విజయవాడ ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి శంకర్, సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. భవానిపురం చర్చి సెంటర్లో అల్లూరి సీతారామ రాజు ఆటో స్టాండ్ (ఏఐటీయూసీ) పునప్రారంభం సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు నగరంలో ఆటో కార్మికులపై ఫైన్ లు పేరుతో వేధింపులు పెరిగాయని, అసలే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో సతమతం అవుతున్న కార్మికులపై పోలీసు వారు వేసే చలానాలు మరింత భారమై పోయాయన్నారు, ఆటో కార్మికులు కూడా ట్రాఫిక్ నిబంధనలు, -మిగతా 2 లో ...

నేడు పింఛన్ల పంపిణీ

ఎన్టీఆర్ జిల్లాలో 2,28,813 పెన్షన్లకు
రూ.98.11 కోట్లు : కలెక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,28,813 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ తెలిపారు. సోమవారం డీఆర్‌డీఏ పీడీ, ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేలా దిశానిర్దేశం చేశారు. అధికారులు సమన్వయంతో ఉదయం 7 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించి, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. పంపిణీ సమయంలో ఇబ్బందిలేకుండా ఉండేందుకు పెన్షన్ రకాన్నిబట్టి నగదు మొత్తాన్ని బండిల్‌గా సిద్ధం చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్‌టీఆర్ భరోసా మొబైల్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని.. ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, పాఠశాల లేదా కళాశాలలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు, సిగ్నల్ సమస్య, నరేగా -మిగతా 2 లో ...

నియమనిష్టలకు నిదర్శనం రంజాన్

కేంద్రమంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పవిత్ర రంజాన్ మాసం ఉపవాసం, నియమనిష్ఠలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ముస్లిం సోదర, సోదరీమణులు పాటించే ఉపవాస దీక్షలతో పేదవాడి ఆకలి ఇబ్బందిని అందరూ తెలుసుకునే అవకాశం ఉందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ -మిగతా 2 లో ...

ఆప్కాస్ కార్మికుల పదవీ విరమణ
62 ఏళ్లు కొనసాగించాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆప్కాస్ కార్మికుల పదవీ విరమణ 62 సంవత్సరాలు కొనసాగించాలని సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అరండలపేట శానిటరీ డివిజన్ వద్ద కార్మికులను ఉద్దేశించి మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ కార్మికుల పదివి విరమణ వయసు 62 నుండి 60కి తగ్గించడాన్ని వీరమించుకోవాలని, వారిని -మిగతా 2 లో ...

రైతు సదస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడికొండ: రైతు నల్ల చట్టాలకు బదులుగా ప్రమాదకర చట్టాలను తెచ్చే కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను నిరసిస్తూ ఏప్రిల్ 3వ తేదీన విజయవాడ నగరంలోని హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ కోరారు. రైతులను సమీకరించే కార్యక్రమంలో భాగంగా సోమవారం అనంతవరప్పాడు, గొర్లవానిపాలెం, దామరపల్లి, పొన్నెకల్లు, తాడికొండ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు నాయకులు చింతల భాస్కరరావు, కే.పూర్ణ, శ్రీరాములు, కొండయ్య పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

డ్రెస్ కోడ్ పాటిస్తూ ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర ఏఐటీయూసీ నాయకులు కొట్టు రమణారావు అల్లూరి సీతారామరాజు ఆటో స్టాండ్ గౌరవాధ్యక్షులు మాగం ఆత్మారామ్,అధ్యక్షులు షేక్ గాలిబ్, షాహిద్,ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, కార్యదర్శి సందక వెంకట్రావు, కోడిపిల్ల శివ, తిరుమలరావు, వేల్పుల నరసింహారావు, శ్రీను, కోశాధికారి మైలమూరి సిద్దయ్య, గుడెల జనార్దన్, సుబ్రమణ్యం, రాములు, యర్రసాని జోసెఫ్, అంజూరి సురిబాబు, భార్గవ్, స్థానిక ఆటో కార్మికులు పాపారావు, రాచమల్ల వెంకీ, రామయ్య, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

పనిప్రాంతం.. తదితర కారణాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. టెలికాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, నందిగామ ఆర్డీఓ కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

నియమనిష్టలకు నిదర్శనం రంజాన్

అన్నారు. కోపం, ఆవేశం, స్వార్థం అనే దుర్గుణాలను మనిషికి దూరం చేయడం రంజాన్ పవిత్ర మాసం లక్ష్యమన్నారు. స్థానిక ఆంధ్ర ముస్లిం కళాశాల ఆవరణలో సోమవారం జరిగిన ఈద్గా ప్రార్థనలకు ఆయన హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. పెమ్మసానికి మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఆశీర్వాదం అందజేశారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ కఠోర ఉపవాస దీక్షలు ముగించుకొని పవిత్ర రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఆప్కాస్ కార్మికుల పదవీ విరమణ 62 ఏళ్లు కొనసాగించాలి

గతంలో లాగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని, పర్మినెంట్ కార్మికుల సరెండర్ లీవ్ సొమ్ము వెంటనే విడుదల చేయాలని, పర్మినెంట్ కార్మికుల ఇంక్రిమెంట్లు, సబ్బులు, చెప్పులు, కొబ్బరికులి లను వెంటనే విడుదల చేయాలని, ట్రాక్టర్‌కు నలుగురు కార్మికులను ఉపయోగించాలని, చనిపోయిన కార్మికుల పిల్లలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తదితర డిమాండ్లతో ఈ నెల 1వ తేదీన గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా జరగే ధర్నాలో కమిటీ మెంబర్లు బాధ్యత తీసుకుని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్

విశాలాంధ్ర-ఉయ్యూరు : రంజాన్ పర్వదిన వేడుకలను స్థానికంగా ముస్లింలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని పలు మసీదుల్లో ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు వేలాదిమంది ముస్లింలు ఈ ప్రార్థనలో పాల్గొన్నారు స్థానిక పెద్ద మసీదు చిన్న మసీదు ఈగ మైదానాల్లో ప్రార్థనలు జరిగాయి అనంతరం పట్టణ ప్రధాన వీధుల్లో ఐక్యత ర్యాలీ నిర్వహించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు హిందూ ముస్లింలు ఆలింగనం చేసుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ముప్పాళ్ళ మందిరంలో ఉగాది వేడుకలు

మాజీ సహహోదారు వై.వి.ఎస్ మహదేవ్ పాల్గొని ప్రసంగిస్తూ పంచాంగం, దాని ప్రాముఖ్యత, ఆధ్యాత్మిక మానవత్వం కలిగిన విషయాలను వివరించారు. రిటైర్డ్ ప్రొఫెసర్, పూర్వ పశువైద్య శాస్త్రవేత్త డాక్టర్ రత్నాకర్ రావు మాట్లాడుతూ ప్రజలు శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావును మందిర కమిటీ ఘనంగా సన్మానించింది. గ్రామస్తులు పూజా కార్యక్రమా లను నిర్వహించారు. మందిర పునర్నిర్మాతలు ముప్పాళ్ళ ధర్మాంత రావు, ఆచార్యులు ముప్పాళ్ళ దేవకి దేవిని ఘనంగా సన్మానించారు. ఉగాది వేడుకల్లో ఎన్.లక్ష్మణరావు, మందిర కార్యదర్శి కల్నల్ ముప్పాళ్ళ రవికుమార్, ముప్పాళ్ళ సుధీర్, ముప్పాళ్ళ వీర

రాఘవయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు పచ్చల సాంబశివరావు, తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్‌రావు, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ, ఉమామహేశ్వరరావు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బాపట్ల రవికి అంబేద్కర్ అవార్డు

విశాలాంధ్ర-గన్నవరం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గన్నవరం మండలం గుంటూరు సదరన్ ప్రైవేట్ లెక్చరర్ టీచర్స్ ఆర్గనైజేషన్ ప్రతి సంవత్సర అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన ప్రైవేటు టీచర్ లెక్చరర్స్‌కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డుకు ఎంపిక చేశారు. ఇందులో భాగంగా స్థానిక స్రవంతి హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు బాపట్ల రవికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పురస్కారం వచ్చేనెల 13వ తేదీన ఆదివారం గుంటూరులో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ప్రతిభ అవార్డు పురస్కారంలో ఎస్ పి యల్ టి ఓ వారు సత్కరిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డు ఎంపిక అయినందుకు స్రవంతి స్కూల్ ప్రిన్సిపల్ కొమ్మినేని రామకృష్ణ ఉపాధ్యాయుని ఈ ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

గురువిందగుంటలో వరి గడ్డి వామి దగ్ధం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని గురువిందగుంట గ్రామంలో కౌలు రైతు చిరువోలు విజయరాజు కు చెందిన రెండు ఎకరాల వరిగడ్డి వామి అకస్మాత్తుగా మంటలు లేవటంతో విషయం తెలుసుకున్న గుడివాడ అగ్నిమాపక కేంద్ర సిబ్బంది, ఎస్ఎఫ్ఓ ఎన్ రాంబాబు ఆధ్వర్యంలో డీఓపి జె.రాంప్రసాద్, ఫైర్ మాన్ ఆర్. నరసింహారావు, హోంగార్డు లు అగ్నిమాపక వాహనం ద్వారా చెలరేగుతున్న మంటలను సోమవారం అదుపు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ దానియేలు, ఎంపీటీసీ సభ్యులు వేమూరు మోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డ్ బిల్లును ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-ఘంటసాల: జామియ మసీదు నందు ముస్లిం మైనారిటీలు రంజాన్ ప్రార్ధనలు సోమవారం ముగించుకుని ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. అనంతరం జామియా మసీదు ముస్లిం పెద్దలు, ముస్లిం మైనారిటీలు మసీదు దగ్గర నుంచి ఘంటసాల ఆంధ్రాబ్యాంకు సెంటర్ వరకు వక్ఫ్‌బోర్డ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ముస్లింలు శాంతియుతంగా నిరసన తెలుపుతూ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు ప్రెసిడెంట్ షేక్ బాషా, వైస్ ప్రెసిడెంట్ షేక్ మహ్మద్ సుభాని, మతగురువు అక్బర్ గఫూర్, యూత్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ తదితర ముస్లిం మైనారిటీలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ఘంటసాల: ఘౌటకం కాలనీలోని ఆర్థికక సమతామండలి కమ్యూనిటీ హాలులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో అవనిగడ్డ బ్రాంచి రేపల్లె ఫోకస్ కంటి ఆసుపత్రి డాక్టర్ కిషోర్, డాక్టర్ దాస్ పర్యవేక్షణలో ఆప్టోమెట్రిస్ట్‌మేరుగు ప్రవీణ్ 180 మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో పాస్టర్ చిన్నం దానియేలు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఈద్గాలవద్ద రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో రంజాన్ వేడుకలు సోమవారం ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పెదపూడిలో ఈసారి వేడుకలను మసీదు పరిధిలోని ధర్మాపురంఈద్గావద్ద బహిరంగ ప్రదేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నమాజు, ఖురాన్ పఠనం, ఈద్ ముబారక్ కార్యక్రమాలను నిర్వహించారు.

నిడుమోలు ఈద్గాలో రంజాన్ తోఫాపంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం నిడుమోలు జామియా మసీద్ వద్ద సోమవారం ముస్లిం కుటుంబాలకు పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా రంజాన్ తోఫా సరుకులనుపంపిణీ చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాలో నిర్వహించిన నమాజు, ఈద్ ముబారక్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలతోపాటు గ్రామస్తుడు, మొవ్వపిఏసిఎస్ కార్యదర్శి జొన్నలగడ్డకూడా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర-విజయవాడ: వివిధ రంగాలపై విద్యార్థులకు నైపుణ్యతను పెంపొందించడానికి ఆంధ్ర లయోలా కళాశాల ఎంబీఏ, ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ డే 2025 ను ఘనంగా నిర్వహించారు. వినూత్న ఆలోచనలతో సాంకేతిక ప్రోటోటైప్‌లు వర్కింగ్ మోడళ్లను ప్రదర్శన పోటీలలో విద్యార్థులు తమ సత్తాను చాటారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ ప్రభుదాస్, సమన్వయకర్త డాక్టర్ రాజీవ్‌కుమార్ చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. . మొదటి నగదు బహుమతి రూ 30వేలు సంతోషి, ప్రత్యూషాజి, రాయనకుమారి, బ్యూలాజిలకు, రెండవ బహుమతి రూ 25వేలు సాయి స్వేతా, వెంకట కృష్ణ, ప్రసన్న దుర్గా, కీర్తనలకు, మూడవ బహుమతి రూ 20వేలు సాయి సృజన, నిఖిల్, ప్రసన్నకుమార్, జగదీష్, ప్రతిషాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ పండుగ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ గ్రామ మసీదులలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సందర్భంగా మసీదులో ఈద్ ముబారక్ ప్రత్యేక ప్రార్థనలు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘ అధ్యక్షుడు షేక్ కాజా, టిడిపి గ్రామ కార్యదర్శి షేక్ బాబు, షేక్ నాగూర్, షేక్ బాజీ, షేక్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

దర్గాల వద్ద ప్రార్థనలు

విశాలాంధ్ర-ఘంటసాల: ఘంటసాలలోని స్థానిక చిన్న మసీదులు అహ్మదీ ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. మత గురువు మహ్మద్ ఇస్మాయిల్ పండుగ సందేశాన్ని ఇస్తూ ఖురాన్ కరీంలో ముస్లింల రెండు రకాల హక్కులు విధిగా ఉన్నాయన్నారు. ముస్లిం ప్రెసిడెంట్ షేక్ జాకీం,జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీం, కమిటీ సభ్యులు కాలేషాహ్, పాల్గొన్నారు.

ఎన్నెస్పీ ఉద్యోగి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట ఎన్నెస్పీ శాఖకు చెందిన ఉద్యోగి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందినట్లు తెలుస్తోంది. విస్సన్న పేట సమీపంలోని రెగ్యులేటర్ (5.5. కి.మీ.) వద్ద సోమవారం తెల్లవారుజామున కొందరు స్థానికులు కాలువలో ఒక వ్యక్తి మృతదేహాన్ని గుర్తించి పోలీసు లకు సమాచారం అందించారు. ఇది రెడ్డిగూడెం మండల పరిధిలో ఉండటంతో అక్కడి పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, శవ పరీక్షలకు తరలించారు. అయితే విస్సన్నపేట ఎన్నెస్పీ కార్యాల యానికి చెందిన ఒక చిరుద్యోగి గత కొద్దిరోజులుగా కనిపించటం లేదని తెలిసింది. ఈ విషయమై అతని కుటుంబసభ్యులు విస్సన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణలో ఉన్నట్లు, అతని వాహనాన్ని నూజివీడు మెయిన్‌బ్రాంచి కాలువ సమీపంలో చంద్రుపట్ల గ్రామం వద్ద గుర్తించినట్లు సమాచారం. తాజాగా గుర్తించిన మృతదేహం అతనిదనే అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఈ విషయమై ఎన్నెస్పీ అధికారులను విచారించే ప్రయత్నం చేయగా, వారు స్పందించలేదు.

బైక్‌ను ఢీకొన్న లారీ : ఒకరి మృతి

విశాలాంధ్ర-గుడివాడ : బైక్‌ను లారీ ఢీకొన్న ఘటన లో ఒకరు మృతిచెందారు. ఈ ఘటన అదర్శనగర్ చివారి లోని తట్టి వర్రు రోడ్డులో సోమ వారం పోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం పోలుకొండ నుండి తట్టివర్రు గోడౌన్‌కి వెళ్తున్న ఏపి 39ఎక్స్ 7484 నెంబర్ గల 10 టైర్ పిడిఎస్ బియ్యం లారీ, తట్టివర్రు వైపు నుండి వస్తున్న పట్టణంలోని పాటిమిదకు చెందిన బైక్‌ను ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న చల్లా పాండురంగారావు (చిన్ననాటు) తలకు బలమైన గాయం కావడంతో ఘటన స్థలంలోనే మృతి చెందాడు. లారీ డ్రైవర్ పరారైనట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సి.ఐ చిన్ని నాగప్రసాద్ తెలిపారు.

క్రికెట్ బెట్టింగులపై ప్రత్యేక నిఘా : ఎస్ఐ

విశాలాంధ్ర-అవనిగడ్డ: అవనిగడ్డలో ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ, అవనిగడ్డ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు అలాగే బెట్టింగ్ ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ లలో నష్టపోయిన పలువురు యువకులు ఇటీవల ఆత్మహత్యలు చేసుకున్న విషయాలను గుర్తు చేశారు. క్రికెట్ బెట్టింగులపై సమాచారం తెలిసిన బాధ్యతగల పౌరులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు.

సెలవు దినాల్లో 13 రిజిస్ట్రేషన్లు

విశాలాంధ్ర-కూచిపూడి : మార్చి 30 (ఉగాది), 31 (రంజాన్) పండగ సెలవు దినాలలో సైతం రిజిస్ట్రేషన్లు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడంతో మొవ్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 13 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగి 2,67, 507 రెవెన్యూ లభించినట్లు ఇంచార్జి రిజిస్ట్రార్ ఎన్ గణేష్‌బాబు సోమవారం వివరించారు, 30న 10 డాక్యుమెంట్లుకు రెవెన్యూ 16, రూ.207, 31న 3 డాక్యుమెంట్లకు రూ. 2,51,300 వచ్చినట్లు వివరించారు.

పెనుమత్సలో చేతి పంపు వితరణ

విశాలాంధ్ర-పమిడిముక్కల: పెనుమత్స ఎస్సీ కాలనీ లో గ్రామానికి చెందిన దండమూడి రాధామణి రూ.90వేల ఖర్చు తో దబ్బా చేతి పంపు వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాన మామగారైన కమ్యూనిస్టు నాయకుడు దండమూడి సుబ్బారావు (సబ్బన్న) జ్ఞాపకార్థం సదరు కాలనీ వాసులకు వేసవి కాలం దృష్ట్యా ఐఎమ్2 దబ్బా తాగునీటి పంపు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు రాధామణి తెలిపారు. మొవ్వ రామ చింతమనేని రాంబాబు పి.కుమార్ గ్రామస్థులు పాల్గొన్నారు.

నెమలి దేవస్థానంలో పంచాంగ శ్రవణం

విశాలాంధ్ర-గంపలగూడెం: నెమలిలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ఆదివారం ఉగాది సందర్భంగా ఆలయ ప్రాంగణంలో స్వస్తి శ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వా వాసు నామ నూతన సంవత్సర పంచాంగ శ్రవణం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారిని నేల సంధ్య, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

భారతీయ మార్కెట్లోకి ఒప్పో ఎఫ్29 సిరీస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): నిజమైన డ్యూరబుల్ ఛాంపియన్ ఒప్పో ఎఫ్29 సిరీస్‌తో స్మార్ట్‌ఫోన్ మన్నికను, నెట్‌వర్క్ విశ్వసనీయతకు సరికొత్త నిర్వచనాన్ని ఇస్తోంది. భారతదేశం కోసం తయారు చేసిన, భారతదేశంలో పరీక్షించిన ఎఫ్29 సిరీస్ ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, మిలిటరీ-గ్రేడ్ దృఢత్వం, అత్యుత్తమ కనెక్టివిటీని, శక్తివంతమైన బ్యాటరీ పనితీరును మిళితం చేస్తుంది. ఇవన్నీ రద్దీగా ఉండే నగర వీధుల నుంచి కఠినమైన భూభాగాల వరకు ప్రతి సవాలుకు సిద్ధంగా ఉండే పల్చని, సొగసైన డిజైన్‌లో ప్యాక్ అయి ఉంటాయి. భారతదేశంలోని వైవిధ్యమైన, విలక్షణమైన వాతావరణాలను తట్టుకునేలా వీటిని తయారు చేశారు. ఈనెల 29వ తేదీ సాయంత్రం 6:00 గంటల నుంచి ఒప్పో ఈ-స్టోర్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, అన్ని ప్రధాన రిటైల్ అవుట్‌లెట్‌లలో ఎఫ్29 సిరీస్ ఫోన్లు అందుబాటులో ఉంటాయి.

శేషాచల శ్రీనివాస స్వామి కళ్యాణ మండపానికి విరాళం

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం మెట్టగుట్ట శ్రీ శేషాచల శ్రీనివాస స్వామి వారి దేవస్థానంలో మండలంలోని కొణిజెర్ల గ్రామానికి చెందిన షేక్. మహబూబ్ సుభాని, హుస్సేన్ బి దంపతుల కుమారుడు, కోడలు నాగుల్ మీరా, ఫరీదాలు మెట్టగుట్ట ఆలయంలో నిర్మాణంలో ఉన్న కళ్యాణ మండపంలో పంకాలు(ఫ్యానులు) ఏర్పాటుకు రూ.80 వేలు నగదును గుడి బ్యాంక్ అకౌంటుకు బదిలీ చేశారు. దాతలకు ఆలయ చైర్మన్ వెంకట్రావు, సంబారి శ్రీనివాసరావు శేష వస్త్రంతో సత్కరించారు. స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-పెదపారుపూడి : ఉగాదికి మండలంలోని యలమర్రు గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, వివిధ బహుమతులు అమరావతి సేవా ఫౌండేషన్ నిధులతో పంపిణీ చేసినట్లు అధినేతలు సూరపనేని వెంకట సత్యనారాయణ, అట్లూరి శ్రీనివాస రావులు ఆదివారం తెలిపారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, కార్మికులు పాల్గొన్నారు.

కళాకారులకు సన్మానం

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం పెనుగొలను లో ఆదివారం ఉగాది సందర్భంగా షిరిడి సాయి బాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో కళాకారులు, రచయితలకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయిబాబా కమిటీ అధ్యక్షుడు వూటుకూరు .నారాయణరావు అధ్యక్షత వహించిన సభలో వివిధ ప్రాంతాల కు,వివిధ రంగాలకు చెందిన30మందిని సన్మానించడం జరిగింది. ప్రముఖకళాకారులు గద్దం. సుబ్బారావు, రామవరపు.ప్రసాద్, పాత కొట్లు .మధుసూదనారెడ్డి, ఉషా కిరణ్ .శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. కళాకారులు ఆలపించిన పౌరాణిక పద్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

పారిశుద్ధ్య కార్మికులకు బహుకరణ

విశాలాంధ్ర-గంపలగూడెం : పెద్దకొమెర జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఉగాది సందర్భంగా జనసేన మండల ప్రధాన కార్యదర్శి వట్టికుంట. కృష్ణ పెద్ద కొమెర పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి, నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు చింతలపాటి వెంకట కృష్ణారావు, గాదే వారి గూడెంసర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జరపల రామకృష్ణ, పగడాల. కృష్ణ, పూల సత్యనారాయణ, కుప్పాల నాగభూషణం, వట్టికుంట గోపాలకృష్ణ, కట్ట శ్రీనివాసరావు, పదిలం తిరుపతిరావు, పారిశుద్ధ్య కార్మికులను సత్కరించినట్లు అనిసర్పంచ్ చెన్నా. శ్రీనివాసరావు తెలిపారు.

ఉగాది సంబరాలు

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి శిల్పారామం వ్యవస్థాపకులు కేంద్ర సంగీత నాటక అకాడమీఅవార్డు గ్రహీత, కళారత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాం ఆధ్వర్యంలో సోమ వారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలు ఆహూతులను అలరించాయి. ఉగాది, వసంత నవరాత్రోత్సవాలలో భాగంగా నిర్వ హించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కూచి పూడి నాట్య కళాకారిణి, పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం శిష్యురాలు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, హంస(కళా రత్న) అవార్డు గ్రహీత ఏ. బాలకొండలరావు (విశాఖపట్నం)ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె శిష్య బృందం ప్రదర్శించిన పలు నాట్యాంశాలుఆహూతులను ఆకట్టుకొన్నాయి. అలాగే ఆయన(నిర్వాహకులువిద్యార్థులు జాహ్నవి (పార్వతీపురం), సిహెచ్ సాత్వికి, బి.మయూఖి రెడ్డి (హైదరాబాద్), నేహాగౌడ్, శ్రీ శ్రీ వాణి (కూచిపూడి) హాలో ప్రదర్శించిన పలు అంశాలు రక్తికట్టించాయి. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు చలాది పూర్ణచంద్రరావు, ఎల్ఐసి సీనియర్ ఏజెంట్ దీవి శ్రీరంగాచార్యులు, కళా రత్న ఏబికొండలరావు, కళా రత్న వేదాంతం రాధేశ్యాం వ్యాపారవేత్త పిన్నమనేని గోపాలకృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.

మహా నగరాలకు ధీటుగా..

మిత్ర హాస్పిటల్లో అత్యాధునిక వైద్యసేవలు

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : మహానగరాలకు దీటుగా ఈ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించే లక్ష్యంతో మిత్ర హాస్పి టల్ ప్రారంభమైంది. ఉగాది పర్వదినం సందర్భంగా సూర్యారావుపేట నరసింహనాయుడు వీధిలో నూతన హాస్పిటల్ ను ఆదివారం లాంఛనంగా ఆరంభించారు. అత్యంత అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో చికిత్సలం దించేలా మిత్ర హాస్పిటల్ ను తీర్చిదిద్దారు. ప్రఖ్యాత ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె. దుర్గా నాగరాజు, యూరాలజిస్ట్ డాక్టర్ సతీష్ మద్రివాడ, పీడియాట్రిక్ అండ్ నియోనేటల్ సర్జన్ డాక్టర్ కె.వి. రవికుమార్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ పి. విశ్వేశ్వరరావు. ఈ హాస్పిటల్‌లో సేవలందిస్తారు. మిత్ర హాస్పిటల్ ప్రారంభోత్సవం లో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ దీనదయాళన్, స్పైన్ సర్జన్ డాక్టర్ అజోయ్ ప్రసాద్ శెట్టి, యూరాలజిస్ట్ డాక్టర్ సుబ్బారావు చోడిశెట్టి, ఏజీహెచ్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్, కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ పి. చంద్రశేఖరరావు తదితర ప్రముఖులు పాల్గొని, నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. అత్యాధునిక ప్రమాణాలతో చికిత్సలందిస్తామని డాక్టర్ దుర్గా నాగరాజు పేర్కొన్నారు.

మానవతా ఆధ్వర్యంలో చలివేంద్రం

విశాలాంధ్ర-కూచిపూడి : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బస్ స్టేషన్‌లో ప్రయాణికులు, బాట సారుల దాహార్తి తీర్చేందుకు వేసవికాలం నిర్వహించే మంచినీటి, మజ్జిగ చలివేంద్రాలను ప్రారంభించారు. వీటిలో మంచినీటి చలివేంద్రాన్నిగ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఎస్సై కే.ఎన్ విశ్వనాథ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆ సంస్థ సేవలను పలువురు కొనియాడారు.

పంచాంగ శ్రవణాలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఉగాది పండుగ సందర్భంగా దేవాలయాలలో పంచాంగ శ్రవణ కార్యక్రమాలు నిర్వహించారు. కూచిపూడి పండితులు దీవి రామకృష్ణమాచార్యులు(బార్లపూడి) పంచాంగ పఠనంచేయగా దేవాలయ కమిటీ సభ్యులుజోశ్యులనాగ జగన్మోహన్రావు, వేదాంతం రాధేశ్యాం, చింతా రామ్మూర్తి, లతోపాటు సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు సోమయాజులు మురళీకృష్ణ శర్మ సత్కరించారు,

వైభవంగా ఉగాది పంచాంగ శ్రవణం

విశాలాంధ్ర-ఉయ్యూరు : మండ లంలో విశ్వవసు నామ ఉగాది పంచాం గం శ్రవణం నిర్వహించారు. స్థానిక విశ్వాలయంలో జరిగిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు చోడవరం బాపిరాజు తదితరులు పాల్గొన్నారు సువర్చల ఆంజనేయ స్వామి ఆలయంలో విశ్రాంత ఉపాధ్యాయులు గబిట దుర్గాప్రసాద్ పంచాంగ శ్రవణం గావించారు. స్థానిక ఈజీ అండ్ ఈజీ కాలేజ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పరాశరం రామకృష్ణమాచార్యులు పంచాంగ శ్రవణం భావించారు.

బీసీల స్వయం ఉపాధికి బ్యాంకర్లతో ముఖాముఖి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రభుత్వం వెనుకబడిన తరగతుల మరియు ఆర్థికంగా వెనుకబడిన కులాల వారికి స్వయం ఉపాధి కల్పనకు ఆర్థిక సాయానికి ఏప్రిల్ 2న బ్యాంకు అధికారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీఓ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రాలు హాజరు కావాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పర్మినెంట్ డిసేబుల్ పింఛన్ ఇవ్వాలి

విశాలాంధ్ర-ఎ కొండూరు : చీమలపాడుకి చెందిన వల్ల రాపు రమాదేవి(36) పుట్టినప్పటి నుండి శాశ్వత అంగవైకల్యంతో మంచానికి పరిమితమైంది అయితే గత ప్రభుత్వ హయాంలో దివ్యాంగ పింఛన్ మంజూరు చేశారు కానీ, పర్మినెంట్ డిసేబుల్ పెన్షన్ మాత్రం మంజూరు చేయలేకపోయారు. అధికారులు సేకరించిన వివరాలు ప్రకారం ఇప్పుడున్న ప్రభుత్వం నెలకు రూ.6 వేల పెన్షన్ ఇస్తున్నారని, కనీసం మంచానికే పరిమితమైన నాకు మాత్రం పర్మినెంట్ డిసేబుల్ పెన్షన్ మంజూరు చేయలేకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని రమాదేవి సోదరుడు రాఘవయ్య అంటున్నాడు. గత ప్రభుత్వ హయాంలో పర్మినెంట్ డిసేబుల్ అర్హత లేకపోయినా రూ.15 వేలు పెన్షన్ కొన్నిచోట్ల మంజూరు చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిపై విచారణ జరగడంతో తొలగించారని, కానీ శాశ్వత అంగవైకల్యంతో పుట్టిన దగ్గరనుంచి మంచానికే పరిమితమై ఉన్న తన చెల్లెలకు పర్మినెంట్ డిసేబుల్ పింఛన్ మంజూరు చేయడానికి వైద్యశాఖ అధికారులకు ఇబ్బంది ఏమిటో అర్థం కావడం లేదని తన చెల్లెలకు పర్మినెంట్ డిసేబుల్ పింఛన్ జిల్లా వైద్య శాఖ అధికారి తక్షణమే మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ముస్లింలకు ఎమ్మెల్యే సౌమ్య రంజాన్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-నందిగామ : క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక, చింతనల మేలు కలయిక-పవిత్ర రంజాన్ విశిష్టత అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. రంజాన్ సందర్భంగా సోమవారం పట్టణంలోని ఈద్గా, పెద్ద మసీదు వద్ద జరిగిన ప్రార్థనలో పాల్గొన్న ఆమె ముస్లింలకు మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారితో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నేతలు పాల్గొన్నారు.

సమాజంలో సాహిత్యం అంతర్భాగం : రామశివ

విశాలాంధ్ర - గుడివాడ : సమాజంలో సాహిత్యం అంతర్భాగమాని డిప్యూటి తహసీల్దార్ కె.రామశివ అన్నారు. స్థానిక ఎన్‌జివో హోమ్‌లో భారతీ సమితి అధ్యక్షా, కార్యదర్శులు డిఆర్‌బి ప్రసాద్, మోకా మాధవరావుల ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రపాక పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు పద్యకవి శిరోమణి పి.వి.ఎన్.వి రాజకుమారి రచించిన వాణీ శతకం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటి తహశీల్ధార్ రామశివ మాట్లాడుతూ సాహిత్యంలో వాస్తవం లేదా ఊహాజనితం, వర్ణన, అశువు ఉండవచ్చు అని అవి సమాజ హితానికి మేలు చేసే దిశగా అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వి.వి రాఘవాచారి, కోశాధికారి అవిర్నేని వెంకటేశ్వరరావు, చోడవరపు రూప, ఎండిఓ వి.వై విష్ణుప్రసాద్, ఎన్జీజివో సెక్రటరీ జి.రాజేంద్రప్రసాద్, సయ్యద్ గఫార్, పోలుకొండ నాగభూషణం, పి.అనిల్‌కుమార్, ఆశూరి శ్రీనివాస్, ముళ్ళపూడి శ్రీనివాస్, మాటూరి రంగనాథ్ తరితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మసీదులో ఈద్ ఉల్ ఫితర్ పవిత్ర దినం సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పేదలకు సాయమందించాలనే ప్రవక్త సూచనలను ఈ సందర్భంగా మత పెద్దలు సూచించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే సౌమ్యకు మైనార్టీ నాయకుల సన్మానం

విశాలాంధ్ర-నందిగామ: రంజాన్ సందర్భంగా పట్టణంలో ముస్లిం మైనార్టీ నాయకుల కుటుంబాలతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్ పర్సన్ మండల కృష్ణకుమారితో కలిసి ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మైనార్టీ నాయకులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: కపిలేశ్వరపురంలో బాబూ జగ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 3,4,5 తేదిల్లో పామర్రు ఉయ్యూరు పమిడిముక్కల తోట్లవల్లూరు కంకిపాడు మండలాల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కపిలేశ్వరపురంలో తూర్పు ఎస్సీ కాలనీ లో జరిగే కబడ్డీ పోటీల్లో ఏ గ్రామానికి చెందిన క్రీడాకారులు ఆ గ్రామం తరుపునే ఆడాలని తెలిపారు.

సరస్వతికి నివాళులు

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల మాజీ సర్పంచ్ గద్దె సరస్వతి మృతి టీడీపీకి తీరని లోటని, గ్రామాభివృద్ధికి, టీడీపీకి ఆమె ఎనలేని కృషి చేశారని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కొనియాడారు. కంచికచర్లకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు గద్దె హరిబాబు, దివంగత గద్దె ప్రసాద్ తల్లి, స్థానిక మాజీ సర్పంచ్ గద్దే సరస్వతి (పెద్దమ్మాయి) మృతదేహాన్ని సోమవారం విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), మాజీ మంత్రి నెట్టెం రఘురాం, పలువురు ప్రజాప్రతినిధు లు స్థానిక నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆమె కుటుంబ సభ్యుల కు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సరస్వతి మృతదేహానికి నివాళులు అర్పించి, ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కంచికచర్ల మాజీ ఎంపీపీ మల్లెల పుల్లయ్య బాబు,మాజీ జెడ్పిటిసి ఎంపీపీ కోగంటి బాబు, శ్రీరాం సాయిప్రసాద్, ఏఎంసి మాజీ చైర్మన్ కాలవ పెద్దబాబు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అల్లా చల్లని దీవెనలు అందరిపై ఉండాలి : రఫీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): అల్లా చల్లని దీవెనలు మానవాళి అందరిపై ఉండాలని మత గురువు ఇమామ్ మహ్మద్ అబ్దుల్ రఫి ఆకాంక్షించారు. విజయవాడ వన్ టౌన్ లోని సరాయి మసీదులో సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వక్ఫ్ బోర్డ్ జిల్లా ఇన్ చార్జ్ ఇన్ స్పెక్టర్ షేక్ ఖాజా మస్తాన్, సరాయి మసీదు మేనేజర్ సయ్యద్ అంజుమ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇమామ్ అబ్దుల్ రఫి ఈద్ నమాజు చదివి సందేశం ఇచ్చారు. పవిత్రత రంజాన్ మాసంలో కఠోర దీక్షలను ఆచరించిన అందరికీ అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ అల్లా చూపిన మార్గంలో నడవాలని, ఎదుటివారి పట్ల ప్రేమ, దయ, కరుణ, క్షమా గుణం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లింలు సహోదరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ తర్వాత సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి : నెట్టెం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : మండలంలోని కె.అగ్రహారంలోని వైజాగ్ స్టీల్ ప్లాంట్ యూనిట్‌లో 37 ఏళ్లుగా జనరల్ ఫోర్ మెన్‌గా పనిచేస్తున్న ఏఐటీయూసీ వైజాగ్ స్టీల్ ప్లాంట్ సెంట్రల్ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ ఆత్మీయ కుటుంబ సభ్యులు జెవిఎస్‌డి ప్రసాద్ స్వచ్ఛంద పదవీ విరమణ కార్యక్రమం స్టీల్ ప్లాంట్ యూనిట్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం శ్రీరఘురామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ తర్వాత సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

పెడనలో శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-పెడన : రాష్ట్రంలో సంచలనం సృష్టించిన దైవ సేవకులు ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా పెడన నియోజకవర్గం లో శాంతి ర్యాలీ నిర్వహించారు. తొలుత ఈ ర్యాలీలో క్యాండిల్ వెలిగించి, నల్ల బ్యాడ్జీలను ధరించి మార్కెట్ యార్డ్ నుండి ప్రదర్శనగా బయలుదేరి బస్టాండ్ సెంటర్ కు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా దైవ సేవకులు ఎఫ్ ఎఫ్ సి ఐ జాతీయ అధ్యక్షులు పీటర్ పుట్టా మాట్లాడుతూ నిజాలను బయటపెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అతని కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెడన రూరల్ సీఐ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పెడన గూడూరు ఎస్సైలు గంట్ల. సత్యనారాయణ, సత్యనారాయణ సిబ్బంది బందోబస్తే నిర్వహించారు.

లక్ష్మి పేరంటాల దీక్షలు

విశాలాంధ్ర-నందిగామ : శ్రీ లక్ష్మీ పేరంటాలమ్మ అమ్మవారి దీక్షలు తీసుకున్నారని ఆలయ ఈవో నారాయణ నరసింహమూర్తి తెలిపారు. లింగాలపాడులోని శ్రీ లక్ష్మీ పేరంటాలమ్మ అమ్మవారి దేవస్థానంలో కోరిన కోరికలు తీర్చుతున్న లక్ష్మీ పేరంటాల అమ్మవారి మాలలు ధరించటం ద్వారా అమ్మవారి కృపకు రాత్రులు అవుతామని భక్తులు చెబుతున్నారు ఈ నేపథ్యంలో సోమవారం పరిసర ప్రాంత ప్రజలు 30 మంది అమ్మవారి దీక్షలో చేపట్టారు ఈ దీక్షలో 41 రోజు కొనసాగుతాయని మాల వితరణ రోజున అమ్మవారి దర్శనం చేసుకుని మాల వితరణ జరుగుతుందని భక్తులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది వంశపారంపర్య ధర్మకర్తలు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట సర్కిల్‌లో 509 సీసీ కెమేరాలు ఏర్పాటు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జగ్గయ్యపేట సర్కిల్‌లో 509 సిసి కెమేరాలు ఏర్పాటు చేసినందుకు జగ్గయ్యపేట సీఐ పీ వెంకటేశ్వర్లును, ఎస్ఐలు వెంకటేశ్వరరావు, రాజులను సీపీఐ నాయకులు అభినందించారు. సోమవారం సీఐ కార్యాలయంలో శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, పట్టణ సహాయ కార్యదర్శులు మాశెట్టి రమేష్‌బాబు, మహమ్మద్ అసదుల్లా, ఏఐటీయుసీ నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ నాయకులు భాను, న్యాయవాది పారా రామారావు, డాక్యుమెంట్ రైటర్ చందు తదితరులు పాల్గొన్నారు.

హంస అవార్డులు అందుకున్న నాట్యాచార్యులు

విశాలాంధ్ర-కూచిపూడి : ఉగాది సందర్భంగా 'హంస' అవార్డులకు ఎంపికైన నాట్యాచార్యులను ఆదివారం సీఎం నారా చంద్రబాబు నాయుడు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సత్కరించారు. ఆనాట్యాచార్యులను మంత్రులు కందులదుర్గేష్, రామనారాయణరెడ్డిలతో కలసి 'కళారత్న' అవార్డు రూ.50 వేల చెక్కు, 'హంస' జ్ఞాపిక, ప్రశంసా పత్రం శాలువాలతో సత్కరించారు. డాక్టర్ పసుమర్తి వెంకటేశ్వర శర్మ (హైదరాబాద్) శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యకళాపీఠం ఉప ప్రధానాచార్యులు డాక్టర్ చింతారవి బాలకృష్ణ(కూచిపూడి)లను సత్కరించారు.

వక్స్ బోర్డు సవరణ చట్టాన్ని వెంటనే రద్దుచేయాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి : కేంద్రం వక్స్ బోర్డు సవరణ చట్టాన్ని వెంటనే రద్దుచేయాలంటూ ముస్లింలు సొమవారం బంటుమిల్లిలో ర్యాలీ చేసి అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ వక్స్ బోర్డు ఆస్తులకు సంబంధించి ఆస్తులను కాపాడి పాత పద్దతిని కొనసాగించాలన్నారు.

గుడివాడలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడలో సోమవారం ఈద్-ఉల్-ఫితర్ ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మసీదుల్లో రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. స్థానిక మియాఖాన్, నూర్, గుల్జార్ చౌక్, మసీద్- ఏ-మెహ్మామద్దీయ, షాహీ మసీద్, మల్లాయిపాలేంలోని మసీద్- ఏ-మెహ్మామద్దీయ, షాహి మసీద్, కొత్త మల్లాయిపాలేం, ఆటోనగర్‌లలోని మసీదుల్లో మత గురువులు పవిత్ర ఖురాన్ సందేశాన్ని ప్రవచించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

సీతారామ స్వామి కళ్యాణం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుడివాడ : శ్రీ సీతారామ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, 2వ భద్రాద్రి మోటూరులోని శ్రీ సీతారామ స్వామి వారి తిరుక్కళ్యాణం ప్రతి ఒక్కరు పాల్గొని స్వామి దివెనలు పొందలని టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు సోమవారం అన్నారు. ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజా వేదికలో ఉత్సవ కమిటీ సభ్యులు డిటిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి పట్టణాధ్య క్షుడు దింట్యాల రాంబాబు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఏప్రిల్ 4 నుండి 10 వరకు దేవస్థానంలో స్వామివారి తిరుక్కళ్యాణ ఉత్సవాలు జరుగుతాయన్నారు. 6న శ్రీరామనవమి పర్వదిన వేడుకలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్‌మోహనరావు, దేవస్థానం కమిటీ సభ్యులు ఆనందాసు వెంకటరమయ్యానాయుడు, మానేపల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు ఉగాది పురస్కారాలు

విశాలాంధ్ర – వినుకొండ : స్థానిక వెల్లటూరు రోడ్డు లోని గుమ్మడి వృద్ధాశ్రమంలో ఉగాది పండుగ సందర్భంగా నియోజకవర్గ కళాకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చ జరిగింది. ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక కళాకారుల కాలనీ ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక విభాగ నిధులు కళాకారులకు అందేలా చూడాలని, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నడిచే దేవాలయాల్లో కళాకారులకు అవకాశాలు కల్పించాలని, డీజే సిస్టంతో మితిమీరిన శబ్ద కాలుష్యాన్ని నివారించాలని తదితర అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్‌కి ప్రభుత్వానికి అర్జీలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 5 మండలాల నుంచి వచ్చిన కళాకారులకు ఉగాది పురస్కారాలను అందించి, సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ , గుమ్మడి కళా పీఠం వ్యవస్థాపకులు గుమ్మడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలుగా సిపిఐ నాయకులు బూదాల శ్రీనివాసరావు, ఐదు మండలాల కళాకారులు, మహిళా కళాకారులు పాల్గొన్నారు.

కోసూరికి ఉగాది పురస్కారం

విశాలాంధ్ర – దాచేపల్లి :శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆరంభం నాడు దాచేపల్లి ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు కోసూరి రవికుమార్‌కు ఉగాది పురస్కారం వరించింది. విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉగాది పురస్కారాన్ని కోసూరి రవికుమార్ అందుకున్నారు.

దుర్గి శిల్పికి ఉగాది పురస్కారం

విశాలాంధ్ర – దుర్గి : ఉగాది పర్వదినం సందర్భంగా దుర్గి గ్రామంలో వున్న నాగార్జున శిల్ప కళా శాల నిర్వాహకులు చెన్ను పాటి శ్రీనివాసాచారి సేవలను ప్రభుత్వం గుర్తించి ఉగాది పురస్కార అవార్డుకు ఎంపికయ్యారు. ఉగాది పండుగ రోజున పల్నాడు జిల్లా నర్సరావుపేట కలెక్టర్ కార్యాలయంలో శిల్ప కళ అధినేత శ్రీనివా సాచారి నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, జిల్లా కలెక్టర్ అరుణబాబు, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు సమక్షంలో ఎంపీ చేతులమీదుగా ఉగాది పురస్కార అవార్డును, ప్రశంసాపత్రంను అందుకున్నారు.

కాల్వలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర – దాచేపల్లి : తంగెడ మేజరు కాల్వలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం శాంతినగర్ వద్ద జరిగింది. శాంతినగర్ కు చెందిన కోలా కోటేశ్వరరావు (49) బహిర్భూమికి వెళ్ళాడు. ప్రమాదవశాత్తు కాల్వలో పడి మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాపారావు చెప్పారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి వక్ఫ్ బిల్లుపై అభ్యంతరాలు

విశాలాంధ్ర – వినుకొండ : రంజాన్ సందర్భంగా ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న జీవీ ముస్లిం సమాజంలో వక్ఫ్ బిల్లు-2025పై నెలకొన్న అభ్యంతరాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసు కుని వెళ్తామని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి నేరుగా తాను, కేంద్రానికి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయల ద్వారా ఈ విషయాలను చేరవేస్తామన్నారు. తద్వారా తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక తిమ్మాయపాలెం రోడ్‌లోని ఈద్గా మైదానంలో సోమవారం నిర్వహించిన సామూహిక ప్రార్థనల్లో చీఫ్ విప్ జీవీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ముస్లింల సంక్షేమం కోసం కట్టుబడి ఉందన్నారు. ముస్లిం సోదరులకి ఎప్పుడూ తన మద్దతు ఉంటుందన్నారు. తాను 3సార్లు ఎమ్మెల్యేగా గెలవ డం, ఇప్పుడు చీఫ్ విప్ కావడంతో వారి సహకారాన్ని ఎప్పుడూ మరిచి పోనన్నారు. స్థానిక ఈ ద్గా, మర్కజ్ మసీద్ కమిటీ వారు రూ. 40లక్షలు కావాలని అడి గారని, దానిపై మున్సిపాల్టీలో తీర్మానం చేయించి అను మతులు కూడా తీసుకుమన్నారు. త్వరలో టెండర్లు పిలిచి ఈద్గా ప్రాంతం అభివృద్ధి చేస్తామన్నారు. ఈద్గా అభివృద్ధి కోసం సగం ఖర్చును వ్యక్తిగతంగా ఇస్తా అన్నానని, ఆ మేరకు సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, కౌన్సిలర్లు,పట్టణ అధ్యక్షులు అయూబ్ ఖాన్, షమీం ఖాన్, సౌదాగర్ జానీ, గోల్డ్ కరీముల్లా, పీవీ సురేష్ బాబు, మత పెద్దలు, పాల్గొన్నారు.

పీ4 విధానంతో పేదల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర – చిలకలూరిపేట : తెలుగు సంవత్సరాది ఉగాది నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 విధానానికి శ్రీకారం చుట్టడం రాష్ట్రంలోని పేద కుటుంబాలకు వరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఇలాంటి విభిన్నమైన పథకాలు, కార్యక్రమా లను ప్రజలకు అందించడంలో చంద్రబాబు తనకు తానే సాటిగా నిలుస్తారని కొనియాడారు. 1999లో సమైక్య రాష్ట్ర సీఎంగా ఆయన ప్రకటించిన జన్మభూమి, 2014లో గ్రామాల దత్తత స్వీకారం కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయని గుర్తు చేశారు. ఆనాటి జన్మభూమి పథకం అప్ డేటెడ్ వెర్షనే పీ4 అని అభివర్ణించారు.

బీసీల అభ్యున్నతికి కృషి చేయాలి : కేసన శంకరరావు

విశాలాంధ్ర – మంగళగిరి : బీసీ సమాజ అభ్యున్నతి కోసం బీసీ ఉద్యోగులు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా బీసీ సంక్షేమ సంఘం ఉద్యోగ విభాగ రాష్ట్ర అధ్యక్షులుగా ఎంవివిఎస్ఎన్ మూర్తి నియామకమైన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేశన మాట్లాడుతూ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మూర్తి అనేక దశాబ్దాలుగా ఉద్యోగులను ఐక్య పరుస్తూ వారి సమస్యలపై అనేక ఉద్యమాలు పోరాటాలు చేశారని ఆయన అన్నారు. బీసీల ప్రధాన డిమాండ్లపై ఏప్రిల్ 2 హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగు భారీ నిరసన ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ఏప్రిల్ 4న గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరం పక్కన టిటిడి కళ్యాణ మండపంలో జరుగు రాష్ట్రస్థాయి విస్తృత సమావేశాన్ని బీసీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కేసన శంకర్రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాం బాబాజీ, రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీనివాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్, జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, ఉద్యోగ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కే హనుమంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు జి వరప్రసాద్, విశ్వేశ్వరరావు వెంకట్రావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఐపీడీ కాలనీ ఈద్గాలో రంజాన్ ప్రార్థనలు

విశాలాంధ్ర – గుంటూరు సిటీ : పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఐపిడి కాలనీ ఈద్గాలో సోమవారం పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గా అధ్యక్షుడు మీర్ అబ్బాస్ అలీ పర్యవేక్షణలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ పర్వదిన విశిష్టతను మీర్ అబ్బాస్ అలీ వివరించారు. పవిత్ర రంజాన్ పర్వదినం రోజున ఈద్గాలో పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించటం సంతోషదాయకంగా ఉందన్నారు. 30 సంవత్సరాలుగా ఈద్గా అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. అందరి సహకారంతో మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామన్నారు. తూర్పు శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్ ఈద్గా ప్రార్దనలకు అనువుగా షామియానాలు, కార్పెట్లు, కూలర్లు, వాటర్ డ్రమ్ములు అందజేశారు. అలాగే మినరల్ వాటర్ పంపిణీ చేశారని, అనేక సౌకర్యాలు కల్పించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జనసేనలోకి బట్టువారిపల్లి సర్పంచ్

విశాలాంధ్ర – కారంపూడి : మండలంలోని బట్టువారి పల్లి గ్రామ సర్పంచ్ ఏరువ రమేష్ బాబు జనసేనలోకి చేరారు. మాచర్ల నియోజకవర్గం సమన్వయకర్త భూసా రామాంజనేయులు ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. మాచర్ల నియోజకవర్గం లో జనసేన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రమేష్ బాబు తో పాటు ఏరువ శ్రీరాములు ,సత్యానందం నలబోతుల వెంకటేష్, కూరపాటి పాపారావు తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కేసనపల్లి కృష్ణ, కామేపల్లి ఏడుకొండలు సంక. సోమయ్య షేక్ సైదావలి, చిన్నం హేమంత్, మణికంఠ పాల్గొన్నారు.

టీడీపీ నూతన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర– తాడేపల్లి: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని చిర్రావూరు లో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టిడిపి నూతన కార్యాలయాన్ని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ఆనాడు పెట్టిన టీడీపీ చరిత్ర తిరగరాసిందని తెలిపారు. టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలోని ప్రాంతీయ పార్టీ సాధించలేని కోటి మంది సభ్యత్వాన్ని టీడీపీ సాధించిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు పీ4ను తీసుకువస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, టీడీపీ మాజీ మండల అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్, పట్టణ మాజీ అధ్యక్షులు జంగాల సాంబశివరావు, పఠాన్ ఖాసీమ్ ఖాన్, మాజీ జెడ్పిటిసి శైలజారాణి, నియోజకవర్గ అధికార ప్రతినిధి శ్రీనివాసరావు, చిగురిపాటి సుబ్బారావు, మక్కపాటి ఏసు ప్రసాద్, నాని, పల్లంపాటి సాంబయ్య, బాల కృష్ణ, డి.అనిల్, డి.శ్రీనివాసరావు, ముసలయ్య పాల్గొన్నారు.

రంజాన్ ప్రార్థనలో ఎమ్మెల్యే జూలకంటి

విశాలాంధ్ర – మాచర్ల : పవిత్ర రంజాన్ వేడుకలు సోమవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. నెలరోజుల పాటు కఠిన ఉపవాసాలున్న ముస్లిం సోదరులు పండుగ రోజు మసీదులు, ఈద్గాలకు చేరుకొని జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పాత మాచర్ల లోని ఈ ఈద్గాకు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు మత పెద్దలు రంజాన్ పండుగనుద్దేశించి ప్రత్యేక సందేశాన్ని వినిపించారు. పేద ధనిక తారతమ్యం లేకుండా ముస్లింలంతా ఐక్యంగా ఒకే వరుసలో కూర్చొని ప్రార్ధనలు జరపటం ఆనవాయితీ. మానవులంతా సమానమేనని, కుల మతాల తోపాటు సాంప్రదాయాలు వేరైనా అందరి ఆరాధ్య దైవం ఒక్కటేనన్నారు. పేర్లు వేరైనా దేవుడు ఒక్కడేనని పవిత్ర ఖురాన్ సారాంశమన్నారు. రంజాన్ మాసంలో ఉపవాసాలుండటం, పేదలకు తోచినంత సహాయం చేయటం అనాది నుంచి వస్తుందన్నారు. అల్లా కృపతో మనుష లందరికి మంచి జరగాలని అల్లాను (దువా) కోరుకుంటూ ముస్లిం సోదరులు ఒకరినొకరు శుభాకాంక్షలతో పండుగ వేడుకలు ముగించారు.

ఉచిత మంచినీటి ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక నరసరావుపేట రోడ్డులోని ఐరిష్ రెసిడెన్సి కన్వెన్షన్ హాల్‌ను ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక శాసన సభ్యులు జీవి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు పాల్గొని ఉచిత మంచినీటి ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ఆధునికంగా రూపుదిద్దుకున్న ఐరిష్ కన్వెన్షన్ హాల్ ప్రారంభించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. విజయవాడ నుండి వచ్చిన విద్యార్థినీలు భరతనాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కాంతారావు, జనసేన పార్టీ నాయకులు నిశంకర్ శ్రీనివాసరావు, పులిపాటి రామారావు, పువ్వాడ కృష్ణ, పీవీ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీల నియామకం

విశాలాంధ్ర- విజయపురిసౌత్ : స్థానిక ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీ లను ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయ కుడు ఊరే మార్క్ ఆధ్వర్యంలో విజయ పురిసౌత్‌లో సోమవారం ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు ఊరే మధు విజయపురిసౌత్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా బొంత అరుణ్ కుమార్, ఎంఎస్పీ అధ్యక్షుడుగా మీసాల దానియేలు, ఉపాధ్యక్షుడుగా సిద్దెల దానియేలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు,మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డిపర్తి శ్రీనివాసరావు,ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి రమేష్,ఎంఎస్పీ మాచర్ల నియోజకవర్గం అధ్యక్షులు గ్యార చిన్న మల్లయ్య,ఎమ్మార్పీఎస్ వెల్దుర్తి మండల అధ్యక్షులు అదిరాల జక్రయ్య,ఎంఎస్పీ వెల్దుర్తి మండల అధ్యక్షులు తాళ్లూరి యాకోబు, ఎంఎస్పీ రెంటచింతల టౌన్ అధ్యక్షులు తాళ్లూరి మరియబాబు, రెంటచింతల యువసేన అధ్యక్షులు దేగల జక్రయ్య, స్థానిక సభ్యులు మంద సామెలు, బి నాగేశ్వంరావు, ఏపూరి ఎలీయ్య, దానియేలు,అది పెద్ద బాలయ్య పాల్గొన్నారు.

నశీర్‌కు కళారత్న అవార్డు

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహమ్మద్ సిఎం చంద్రబాబు చేతుల మీదుగా ఉగాది పురస్కారం కళారత్న అవార్డు అందుకున్నారు. విశ్వావసునామ ఉగాది సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉగాది సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా అవార్డు స్వీకరించిన అనంతరం నశీర్ అహమ్మద్ తన సరికొత్త పుస్తకం " భారత స్వాతంత్ర్యోద్యమం - ఆంధ్ర ముస్లిం యోధులు" ను ముఖ్యమంత్రికి అందజేశారు. గత పాతికేళ్ళుగా తాను సాగిస్తున్న స్వాతంత్ర్యోద్యమ చరిత్ర పుస్తకాల రచన, ప్రచురణ, ప్రచార కార్యక్రమాల వివరాలను ఆయన సిఎం చంద్రబాబునాయుడుకు వివరించారు. ఆ విశేషాలను సావధానంగా విన్న ముఖ్యమంత్రి నశీర్ అహమ్మద్‌ను అభినందించారు. పట్టణంలోని పలువురు ముస్లిం పెద్దలు నశీర్ అహమ్మద్‌ను అభినందించారు.

5న మోడల్ జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలు

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: భారత న్యాయవాదుల సంఘం(ఐఏఎల్) ఆధ్వర్యంలో ఏప్రిల్ 5వ తేదీన నమూనా జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలు నిర్వ హిస్తున్నట్టు ఐఏఎల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జె.నరసింహారావు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలు ఈ నెల 16వ తేదీన జరగనున్న తరుణంలో పరీక్షలు రాస్తున్న అభ్యర్థులు సౌకర్యార్థం రాష్ట్ర వ్యాప్తంగా భారత న్యాయవాదుల సంఘం ఈ నమూ నా పరీక్ష లను ముందస్తుగా నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. గుంటూరు జిల్లా ఐఏఎల్ యూ నిట్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కోర్టు ప్రాంగణంలో 5వ తేదీన ఈ మోడల్ జేసీజే పరీక్షలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఐఏఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చెరుకూరి సత్యనా రాయణ, దాసరి ఉమామహేశ్వరరావులను సంప్రదించాలని తెలియజేశారు. ఈ మోడల్ జేసీజే పరీక్షలు రాసే అభ్యర్థులకు సర్టిఫికేట్‌తో పాటు మొదటి మూడు స్థానాల్లో రాణించిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించబడుతాయని తెలియజేశారు. మరిన్ని వివరాలకు ఐఏఎల్ స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పర్చూరు కుమారి నంద ఫోన్ నెంబరు 9491945025, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సిద్దా సత్యనారాయణ, 9441504506, స్టేట్ జాయింట్ సెక్రటరీ రమేష్ 9849026117 సంప్రదించగలరని తెలియజేశారు.

క్యూఆర్ కోడ్ ద్వారా ఉద్యోగ ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - వినుకొండ : ప్రభుత్వం తరపున విడుదల చేసిన పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలు నమోదు చేసుకుంటే చాలు నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు ఏర్పాటు చేసే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. క్యూఆర్ కోడ్ ను ఉద్యోగార్థులు సెల్ ఫోన్ లో స్కాన్ చేస్తే కంపెనీ వివరాలతో పాటు ఏయే ఉద్యోగాలు ఉన్నాయి? అర్హతలు ఏమిటి? తదితర అంశాలు సెల్ ఫోన్ కు వచ్చేలా ఏర్పాటు చేశారన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉన్న నిరుద్యోగులకు లక్షలాది ఉద్యోగాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకుని వస్తోందన్నారు. నిరుద్యోగులంతా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన పోస్టర్ ను సతీసమేతంగా విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. 10వ తరగతి, ఆ పైన చదివిన వారు ఎవరైనా ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందవచ్చన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్స్ విభాగంలోని సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ సంస్థ సీడాప్ ద్వారా ప్రభుత్వం దీనిని నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, పట్టణ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

హత్య కేసులో ముగ్గురు అరెస్ట్

విశాలాంధ్ర - తాడేపల్లి: తాడేపల్లి పట్టణ పరిధిలోని కెఎల్ రావు కాలనీలో గుర్తుతెలియని వ్యక్తిని కొట్టి చంపిన కేసులో తాడేపల్లి పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచారు. ఈ సందర్భంగా నార్త్ జోన్ డిఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సిఐ కల్యాణ్ రాజు నేతృత్వంలో ముద్దాయిలను అరెస్ట్ చేశామని తెలిపారు. ఈనెల 27వ తేదీన గుర్తు తెలియని సుమారు 30 సంవత్సరాలు వయస్సు ఉన్న ఓ వ్యక్తి కేఎల్ రావు కాలనీలోని హొసన్న ప్రార్థనా మందిరం వద్ద దుర్గాశి రాజేశ్వరి ఇంట్లోకి దూరి దౌర్జన్యం చేసి అఘాయిత్యం చేయడానికి ప్రయత్నించగా ఆమె బిగ్గరగా కేకలు వేసింది. సమీపంలో వున్న వల్లభాపురం జశ్వంత్, వల్లభాపురం కోటేశ్వరరావు, బోజంగి సింహాచలం నాయుడు మరో ముగ్గురు అఘాయిత్యానికి ప్రయత్నించిన వ్యక్తిని పట్టుకునేందుకు ప్రయత్నించగా కొండపైకి పారిపోయాడు. సదరు వ్యక్తిని వెంబడించి కొండపైకి చేరుకుని అతన్ని చంపాలనే ఉద్దేశ్యంతో పిడిగుద్దులు గుద్దడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తిని కొండ పైభాగం నుండి కిందకు తీసుకువచ్చి రోడ్డుపై పడవేసి పారిపోయారని, కేసు నమోదు చేసిన తాడేపల్లి సిఐ కల్యాన్. యస్ఐ జె శ్రీనివాసరావుతో కలసి దర్యాప్తు చేసి ప్రకాశం బ్యారేజ్ వద్ద తిరుగుతున్న ఆ ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచామని, మరో ముగ్గురు మైనర్లు అని త్వరలోనే వారికి కూడా అరెస్ట్ చేయనున్నామని మురళీకృష్ణ తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించిన సిబ్బందిని ఆయన అభినందించారు.

ఉండవల్లికి రాముడి ధనుస్సు, బాణం

విశాలాంధ్ర - తాడేపల్లి : అయోధ్య రామందిరానికి విరాళంగా 10 కేజీల వెండి, కేజీ బంగారంతో శ్రీ రాముడి ధనుస్సు బాణంను దాత చల్లా శ్రీనివాస్ శర్మ చేయించారు. ఈ ధనుస్సు, బాణం శోభాయాత్రగా దేశవాప్తంగా నిర్వహించారు. దానిలో భాగంగానే నిర్వాహకులు కనసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉండవల్లి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించి కాపుల బజార్‌లోని కోదండ రామాలయంలో భక్తుల దర్శనార్థం తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా దాత చల్లా శ్రీనివాస్ శర్మ, గంగోత్రి పీఠాధిపతి అద్వైత నంద మహారాజ్, గౌడి మఠం పీఠాధిపతి భక్తి సుందర్ జీ, మహామండలేశ్వర్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి హిందూ ఈ దనస్సు, బాణం దర్శనం చేసుకునేందుకు వీలుగా ఈ శోభయాత్ర చేపట్టారని తెలిపారు. ఈ శోభాయాత్ర నవంబర్ నెలలో అయోధ్యకు చేరుకుంటుందని, ఈ దనస్సు, బాణం స్వామి వారికి ఆలంకరణ చేస్తారని తెలియజేశారు.

స్కేటింగ్‌లో తాడేపల్లి యువకుడి సత్తా

విశాలాంధ్ర- తాడేపల్లి: గత నెల 24 నుండి 30వ తేదీ వరకు తైవాన్ లో జరిగిన చైనీస్ తైపి రోలర్ స్పోర్ట్స్ ఫెడరే షన్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ స్కేటింగ్ పోటీల్లో ఇండియా నుండి పాల్గొన్న తాడేపల్లి పట్టణం, డోలాస్ నగర్‌కు చెందిన మెరుగుపాల ఆశిష్, స్కేటింగ్ విభాగంలో ఫ్రీ స్టయిల్, ఇన్ లైన్, సోలో డాన్స్ విభాగాల్లో తలపడ్డాడు. ఈ మూడు విభాగాల్లో రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్స్ సాధించాడు. ఆశిష్ ఇక తేడాది తమిళనాడులోని పొలాచీలో రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించిన విషయం విధితమే. అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటిన ఆశిష్‌కు కోచ్ పి సత్యనారాయణ, చిట్టి బాబు, రాష్ట్ర రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ కార్యదర్శి పి దామస్, గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీ నీలిమ, పి శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జాతీయ ప్రతిభా అవార్డుకు మారం శ్రీరామమూర్తి ఎంపిక

విశాలాంధ్ర - దాచే పల్లి : నగర పంచాయతీ పరిధిలోని అలుగు మల్లెపాడుకు చెందిన మారం శ్రీరామమూర్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జాతీయ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు. మూడు దశాబ్దాలకు పైబడి ఆయన ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నారు. శ్రీ వివేకా నంద ఉన్నత పాఠశాలను నడపడమే కాకుండా హిందీ పండిట్‌గా రాణిస్తున్నారు. దాంతో గుం టూరు సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు ఈ జాతీయ ప్రతిభా అవార్డు కు ఎంపిక చేశారు. ఈ అవార్డు ను ఈ నెల 13న అంబేడ్కర్ జయంతి నాడు ఇవ్వనున్నారు. ఆ రోజు గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణ రావు చేతుల మీదుగా అందుకోనున్నారు. దాంతో పాఠశాల డైరెక్టర్ పోలిశెట్టి అప్పారావు, రాయల శ్రీధర్ శ్రీరామమూర్తిని అభినందించారు.

ముస్లిం సోదరుల వెన్నంటే కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - తెనాలి : ఈదుల్ ఫిత్ర్ పర్వదిన వేడుకలను సోమవారం పట్టణానికి చెందిన ముస్లింలు చెంచుపేటలోని ఈద్గా మైదానంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణానికి చెందిన దాదాపు 23 మసీదుల పరిధిలోని ముస్లింలు 'అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ లాఇలాహ ఇల్లల్లాహు అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ వలిల్లాహిల్‌హంద్' అనే స్తోత్రాన్ని పఠిస్తూ చెంచుపేటలోని ఈద్గా మైదానానికి చేరారు. అక్కడ పాండురంగపేట మక్కామసీదు ఇమామ్ మౌలానా షేక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుని తరువాత ప్రక్కనే ఉన్న ముస్లిం స్మశాన వాటికకు వెళ్ళి చనిపోయిన పెద్దల సమాధులపై పూలుచల్లి నివాళులర్పించారు. ఎండ వేడిమి అధికంగా ఉండటంతో ఈసారి ఉదయం 9.30 గంటలకే నమాజ్ చేశారు.

ఈద్గాలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజా

చెంచుపేట ఈద్గాకు ఎమ్మెల్సీ ఆలపాటి రాజా వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలపాటి రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిత్యం ముస్లిం సోదరులకు వెన్నంటి ఉంటుందన్నారు. మసీదులు, ఈద్గాలు, మదర్సాలు, షాదీఖానాలు ఇత్యాది వాటికి ఎటువంటి విఘాతం కలగకుండా చూడటంలో ముస్లింలకంటే తానే ఒక అడుగు ముందుంటానని ఆలపాటి రాజా వాగ్దానం చేశారు. ఈ నేపథ్యంలో మజ్లిసుల్ ఉలమా-వల్ అయిమ్మా, జమియతే ఉలమా హింద్-తెనాలి సంస్థల వారు వక్ఫ్ చట్టం సవరణ-2024ను వ్యతిరేకిస్తూ ఆలపాటి రాజాకు మెమొరాండం సమర్పించారు. వక్ఫ్ చట్టం సవరణ-2024ను వ్యతిరేకిస్తూ, నిరసన తెలియజేస్తూ నమాజీలు నల్లబ్లాడ్జీలు ధరించగా, మరి కొందరు చేతికి నల్ల రిబ్బన్లు కట్టుకుని ఈద్గాకు వచ్చారు. పోలీసులు బందోబస్తును పర్యవేక్షించారు.

రేపు మున్సిపల్ కార్యాలయంలో "రుణమేళా"

విశాలాంధ్ర- మాచర్ల : 2025-26 ఆర్థిక సంవత్సరం చంద్రన్న స్వయం ఉపాధి, బిసి, ఈ బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుదారులకు ఈ నెల 2న "రుణమేళా" నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు సోమవారం తెలిపారు. వేణుబాబు మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న రుణ మేళకు వివిధ బ్యాంక్ మేనేజర్లు రానున్నారని, అర్జీదారులు ఓబి ఎంఎంఎస్ ఆన్ లైన్ అప్లికేషన్, ఆధార్ కార్డ్, సంబంధిత బ్యాంక్ అకౌంటు పాస్ బుక్, పాన్ కార్డ్, రేషన్ కార్డులతో హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రంజాన్ పండుగ ముస్లిం జీవితాలలో వెలుగు నింపాలి : తాడిశెట్టి మురళి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : కఠిన ఉపవాస దీక్ష అనంతరం ముస్లింలు జరుపుకునే రంజాన్ పండుగ ముస్లింల జీవితాలకు వెలుగు నింపాలని మాజీ డిప్యూటీ మేయర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళీమోహన్ ఆకాంక్షించారు. రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం హక్కుల పోరాట సమితి (ఎంహెచ్‌పీఎస్)రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి ఆధ్వర్యంలో పలువురు ముస్లిం నాయకులు మురళి నివాస గృహంలో మురళీమోహన్‌ను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ టీడీపీ మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి ఉందని, త్వరలో మైనార్టీలకు సబ్సిడీతో కూడిన రుణాలను ఇవ్వబోతుందన్నారు. అలాగే అనేక సంక్షేమ పథకాలు అందించనున్నామని పేర్కొన్నారు. 1998లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉర్దూ భాషకు రెండవ అధికార భాషగా గుర్తింపు ఇచ్చారని, మైనార్టీల కోసం రోష్నీ పథకాన్ని ప్రవేశపెట్టి అనేక పథకాలు అమలు చేశారని చెప్పారు. రాష్ట్రంలో ముస్లింలు పూర్తిగా వెనుకబడి ఉన్నారని, వారిని ఆదుకునే విధంగా చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. తనకు పదవి ఉన్నా లేకున్నా అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉంటానని, ముఖ్యంగా ముస్లింలకు సంబంధించి ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే దానిని పరిష్కరించటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాడిశెట్టి మురళికి శాలువ కప్పి మెమెంటో ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్.బాజీ, షేక్. షాకీర్, షేక్.యాసీన్, షేక్.బషీర్, షేక్.ఫరీద్ ఉన్నారు.

గంజాయి విక్రయదారులు అరెస్ట్

విశాలాంధ్ర - తాడేపల్లి: పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురం పట్టణ శివారులో గంజాయి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు వారినుండి మూడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ కళ్యాణ్ రాజు తెలిపారు. తాడేపల్లి పోలీస్ స్టేషన్లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ రాజ్ మాట్లాడుతూ ముత్యాల మనోజ్ కుమార్, అహ్మద్ భాషా, వద్దేశ్వరమని, కైలా ప్రవీణ్ కొలనుకొండ గ్రామానికి చెందిన వారిని తెలిపారు. ఈ ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు. ఈ మధ్యకాలంలో మా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గంజాయి మీద ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని తెలిపారు. సుమారు నెలన్నర నుండి 30 మంది వరకు రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జె శ్రీనివాస్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాన సమాజం ఆడిటోరియం పునర్నిర్మాణం

కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని హామీ

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ఉగాది పండుగ సందర్భంగా స్థానిక అమరావతి రోడ్డులో ఉన్న అన్నదాన సమాజం ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి సినీ గీతాల పోటీలు భారతీ సాంస్కృతిక సంగీత కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల ప్రసాదరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన గుంటూరు ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలు ప్రారంభించారు. 2007వ సంవత్సరం నుంచి నిరంతరం సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తూ కళాకారులను, గాయనీ గాయకులను, సాంకేతిక నిపుణులను ప్రోత్సహిస్తున్న అన్నదాన సమాజం మాజీ చైర్మన్ మిరియాల ప్రసాదరావును డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన సమాజంలోని ఆడిటోరియంను అభివృద్ధి చేయాలని, పూర్తి వసతులతో నిర్మాణం చేపట్టాలని డాక్టర్ చంద్రశేఖర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అన్నదాన సమాజం ఆడిటోరియంను పునఃనిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పోటీల్లో గెలుపొందిన విజేత లకు డాక్టర్ పెమ్మసాని నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. మొదటి బహుమతి హైదరాబాద్‌కు చెందిన దుర్గా ప్రసాద్‌కు రూ. 5వేలు, రెండవ బహుమతి విశాఖపట్నానికి చెందిన కెఎం నాయుడుకు రూ.వేలు, మూడవ బహుమతి చిలకలూరిపేటకు చెందిన జి.రాజ కుమారికి రూ. 3వేలు, ప్రత్యేక బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య, మద్దిరాల మ్యానీ, జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, దేగల వెంకటేశ్వరరావు, ఆర్గనైజర్స్ పెళ్ళూరి కృష్ణారావు, కె.బాబురావు, డి.బాలస్వామి, గాదె రత్నారెడ్డి, జాస్తి వీరాంజనేయులు, బిళ్ళా అశోక్ తదితరులు ఉన్నారు.

ఎముకలు, కీళ్ల సమస్యలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ఎము కలు, కీళ్ల సమస్యలపై ఎప్పటికప్పుడు నిరంతరం అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కొత్తూరు రాజశేఖర్ రెడ్డి హెచ్చరించా చారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'ఎముకలు, కీళ్లకు సంబంధించిన సమస్యల'పై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కొత్తూరు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మానవుని శరీర నిర్మాణం ఒక ఆకారంగా ఉండటంలో ప్రముఖ పాత్ర వహించే ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సూచించారు. ఎము కలు ఆరోగ్యంగా ఉండాలంటే మనం రోజువారీగా తీసుకునే ఆహారంలో క్యాల్షియం ఉండేలా చూసు కోవాలని, మన ఆహారం ద్వారా తీసుకునే కాల్షియం మన శరీరానికి పట్టడానికి విటమిన్-డి3 కూడా చాలా ముఖ్యమన్నారు. సాధారణంగా సమస్య వచ్చినప్పుడు కాల్షియం ఉన్న ఆహారం తీసుకోవాలని ప్రయత్నం చేయటం కంటే చిన్న వయసు నుంచే ఎముకలు గట్టిగా ఉండేందుకు దోహదపడే క్యాల్షియం ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకుంటే మంచిదని సూచించారు. మోకాళ్ళకు సంబం ధించిన సమస్య తొలి దశలో ఉంటే కొన్ని ఇంజక్షన్ల ద్వారా కూడా వైద్యం చేసే అవకాశం ఉంద న్నారు. ఇంప్లాంట్స్ విషయంలో ముఖ్యంగా మూడు రకాలు ఉన్నాయని, వాటిలో టైటానియంతో చేసిన ఇంప్లాంట్స్ మంచివని, ఎముకలు ఫ్రాక్చర్స్ అయినప్పుడు ఆ సందర్భాల్లో వేసే రాడ్స్ స్టెయిన్‌లెస్ స్టీల్ కన్నా టైటానియం మంచిదని, ఈ టైటానియం రాడ్స్ మరల బయటకు తీయకపోయినా ఇబ్బందులు ఉండవన్నారు. ఒకవేళ స్టెయిన్ లెస్ రాడ్స్ గనుక వాడితే మరల వాటిని బయటకు తీయవలసి వస్తుందన్నారు. మెడ భాగంలో ఉన్న డిస్కులలో సమస్య వచ్చిన ఎడల స్పాండిలైటిస్‌కు దారితీస్తుందని, వెన్నుపూస భాగంలో డిస్కులలో సమస్య వచ్చిన ఎడల సయాటికా సమస్యకు దారితీస్తుందని వివరించారు. ఎముకలకు సంబంధించిన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు రోజూ వ్యాయామం చేస్తూ కాల్షియం బాగా లభించే పాల ఉత్పత్తులు, నువ్వులు, పాలకూర లాంటి వాటిని ఆహారంలో ఉండే విధంగా చూసుకుంటూ విటమిన్ డి3 లభించే విధంగా కొంత సమయమైనా ఎండ తగిలే విధంగా నడక అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ ఆరోగ్య సభలో టీ.వీ సాయిరాం, సేతు రామేశ్వరరావు, ఆర్.రామచంద్రరావులు పాల్గొన్నారు.

శివయ్య నుదిటిన భానుడి తిలకం

విశాలాంధ్ర - దాచేపల్లి : ఉగాది పర్వదినం నాడు గామాలపాడు ప్రజలకు ఓ అద్భుత దృశ్యం కనిపించింది. టీటీడీ పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో ఇటీవల చెన్న మల్లి కార్జునస్వామి ఆలయాన్ని పునః ప్రతిష్ట చేసిన విషయం విధితమే. దాంతో తాజాగా 16 రోజుల పండగను ఆదివారం ఉగాది నాడు చేయడానికి ఆయనతో పాటు పురోహితులు, ఊరి ప్రజలు అక్కడికి వెళ్ళారు. అదే సమయంలో ఆ స్వామి మరకత లింగంపై ఉషోదయపు సూర్యకిరణాలు పడిన అద్భుత దృశ్యం కనిపించింది. కనువిందు చేసిన ఆ దృశ్యాన్ని ఒక్కసారిగా చూసిన అందరూ భక్తితో పులకించారు. అనంతరం ఆ స్వామి వారికి అభిషేకాలతో పాటు ఆ సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు.

రంజాన్ తోఫా అందజేత

విశాలాంధ్ర - పెదకూరపాడు : మండల పరిధిలోని హుస్సేయనగరం గ్రామానికి చెందిన ముస్లిం సోదర సోదరీ మణులకు మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందించినట్లు మాగులూరి ఫౌండేషన్ ఎండి మాగులూరి భాను ప్రకాష్ తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాగులూరి ఫౌండేషన్ ప్రతినిధులు కిరణ్ కుంచనపల్లి మాగులూరి కృష్ణారావు, కొండవీటి ప్రసాద్, ఏపూరి లక్ష్మీనారాయణ,చిన్నారులు హర్ష , గిరీష్ పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర - మంగళగిరి : ఒంటిమిట్ట కోదండ రామాలయంలో వేంచేసి ఉన్న సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సేవాసమితి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. మంగళగిరి పట్టణంలోని స్వర్ణకార సంక్షేమ సంఘం కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సేవాసమితి ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 10వ తేదీన గరుడ సేవలో భాగంగా శ్రీ సీతారాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుందని అలాగే రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలీలు తరలివచ్చి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి వారి ఆశీస్సులు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు మాడ జానకి రామయ్య, గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఉడత శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి తిరువీధుల కిరణ్ తెలియజేశారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-తాడికొండ: రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు మోతడిక గ్రామానికి చెందిన బిజెపి మాజీ మండలాధ్యక్షులు మంచి కలపూడి గంగాధర్ నిత్యవసర సరుకులను సోమవారం పంపిణీ చేశారు. 64 మందికి బెల్లం, కంది పప్పు , సేమియా, నూనె, ఖర్జూర, పసుపు, గోధుమపిండిను పంపిణీ చేసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

నూర్ మసీదులో రంజాన్ పండగ వేడుకలు

విశాలాంధ్ర - దాచేపల్లి : మాదినపాడు రోడ్డులోని నూర్ మసీదులో సోమవారం రంజాన్ పండగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక నమాజు అనంతరం నిరుపేదలకు దానధర్మాలు చేశారు. ఫిత్రా ఇచ్చారు.

మాచర్ల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు నందు

O.S NO: 190/2016

పిటీషన్ :
సల్లా సత్యవతి @చల్లా సత్యవతి - వాది
మరియు
షేక్ మస్తాన్ వలి - ప్రతివాది

To,
ప్రతివాది యొక్క అడ్రసు :
షేక్ మస్తాన్ వలి, తండ్రి పెద్ద జాను, R/O. రచమల్లెపాడు గ్రామం, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా.

పై దావాను శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు కొరకు ది. 4-4-2025నకు వాయిదా వేసియున్నారు. మీరు ది.04-04-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు, పై దావా నందు శ్రీ కోర్టువారి ముందు మీరు స్వయంగా గాని, లేక లాయర్ గారి ద్వారా గాని, హాజరు పడి మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెనని, ఒకవేళ మీరు హాజరు పడనియెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా ది. 04-04-2025.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

గంగుల శ్రీనివాసరావు
వాది తరపు న్యాయవాది
మాచర్ల - 522426.
సెల్ : 6300668405

అల్లా ఆశీస్సులు ఉంటే ఏదైనా సాధ్యమే

విశాలాంధ్ర - పిడుగురాళ్ళ : భగవంతుడు అల్లాహ్ ఆశీర్వాదం ఉంటే ఏదైనా సాధ్యమేనని, గత రంజాన్ వేళ నేను మాజీ ఎమ్మెల్యేగా ఉన్న ఈ రంజాన్ పండుగ వేళ ఎమ్మెల్యేగా మీ అందరి ఆశీస్సులతో సేవ చేసేందుకు ఉన్నట్లు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని యరపతినేని నగర్ ఈద్గా వద్ద సోమవారం రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా మీ అందరిలో ఒకడిగా ఉంటూ సేవ చేసే భాగ్యం కలగటం తన అదృష్టంగా భావిస్తున్నాను. ప్రభుత్వం హజ్ యాత్రకు వెళ్ళేవారి కోసం రూ. లక్ష చొప్పున సాయం చేస్తుందని నియోజకవర్గంలోని హజ్ యాత్రకు వెళ్ళేవారికి సాయం అందుతుందన్నారు. షాదీఖానాలు, మజీద్‌ల నిర్మాణాలు పూర్తి చేయిస్తామన్నారు. స్థానిక షాదీఖానా ను రూ. 50 లక్షలతో ఏసిగా ఆధునీకరిస్తామన్నారు. నెల రోజులు ఎంతో దీక్షగా ఉపవాసాలు చేసిన అందరికి అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే యరపతినేనిని ముస్లిం పెద్దలు ముస్లిం సాంప్రదాయ దుస్తులతో సత్కరించారు.

బీఎస్ఎన్ఎల్ సేవలలో అంతరాయాలు లేకుండా చర్యలు

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: బిఎస్ఎన్ఎల్ సేవలలో సంబంధించి తరచూ తలెత్తుతున్న అంతరాయాలను, ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించి టెలికం ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రొవైడర్లకు సమస్య లేకుండా పరిష్కరిస్తానని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ భరోసా ఇచ్చారు. బిఎస్ఎన్ఎల్ నుంచి అందిస్తున్న ఇంటర్నెట్ (బ్యాండ్ విత్) సమస్యలు, ప్రసారాల అంతరాయాలు, బిల్ పేమెంట్లు తదితర అంశాలపై నిత్యం తలెత్తుతున్న సమస్యలను బిఎస్ఎన్ఎల్ టెలికాం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్లు కేంద్ర మంత్రికి ఆయన కార్యాలయంలో ఆదివారం కలిసి వివరించారు. స్పీడ్ ఇష్యూస్‌తో పాటు చెన్నై - విజయవాడ లైన్ లో మల్టీపుల్ లైన్ల మధ్యన తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించడంలో బిఎస్ఎన్ఎల్ అధికారులు విఫలమవుతున్నారని ఆపరేటర్లు వివరించారు. గుంటూరు జిల్లాలో ప్రస్తుతం లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి, పనిచేస్తున్న ఆపరేటర్లను కాదని, కొత్తగా ఆపరేటర్లను ఏర్పాటు చేసిన గుంటూరు జిల్లా ఉన్నతాధికారిపై ఆపరేటర్లు ఫిర్యాదు చేశారు. సమస్యలను పూర్తిగా తెలుసుకున్న పెమ్మసాని స్పందిస్తూ తక్షణమే బిఎస్ఎన్ఎల్ సిజిఎం శేషాచలంతో ఫోన్లో మాట్లాడారు. టిప్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరణ అడిగారు. సజావుగా పనిచేసే ఆపరేటర్లను ఇబ్బంది పెడితే ఊరుకోబోమని, న్యాయబద్ధంగా వాళ్ళకి అందించాల్సిన సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని, బిల్లులు చెల్లింపుల విషయంలో పారదర్శకంగా ఉండాలని పెమ్మసాని అధికారులకు సూచించారు. అలాగే క్షేత్రస్థాయిలో మోనిటరింగ్ సిస్టమ్ ను క్షుణ్ణంగా పరిశీలించి, ఎక్కడ తప్పు జరుగుతుందో వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని, ఆపరేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం టిప్ ఆపరేటర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాయకత్వంలో ఎవరికి అన్యాయం జరగబోదని, న్యాయబద్ధంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా ఆపరేటర్లకు అందాల్సిన సౌకర్యాలను అందించేలా చూస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో టిప్ స్టేట్ ప్రెసిడెంట్ సోమశేఖర్, జనరల్ సెక్రెటరీ సి.హెచ్ ప్రవీణ్, ట్రెజరర్ వై.వి రావు తదితరులు పాల్గొన్నారు.

మురికిపూడి దేవపాల్‌కు 'ఉగాది పురస్కారం'

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన ఉగాది పురస్కారాలలో భాగంగా మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్‌ను 'ఉగాది పురస్కారం' తో రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్మానిం చారు. సేవా రంగములో చేసిన విశేష కృషికి గుర్తింపుగా మురికిపూడి దేవ పాల్ ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సంద ర్భంగా దుశ్శాలువ, మెమెంటో, సర్టిఫికెట్, 10 వేల రూపాయలు బహుమతి పొందారు. పురస్కారా గ్రహీత దేవపాల్ మాట్లాడుతూ 40 సంవత్సరాలు సామాజిక రంగంలో బాల కార్మి కుల, నిరక్షరాస్య మహిళల, కరోనా బాధితుల, వరద బాధితుల కోసం సమా జంలో ప్రత్యేకముగా దళితుల చైతన్యం కోసం చేసిన కార్యక్రమాలు ప్రభుత్వం గుర్తించి ఉగాది పురస్కారంతో గౌరవించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుకి, ప్రభుత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

ఉగాది అవార్డు అందుకున్న గొట్టిపాళ్ల

విశాలాంధ్ర - రెంటచింతల : స్థానిక వేణుగోపాలస్వామి ఆలయ పూజారి గొట్టిపాళ్ల కృష్ణమాచార్యులుకు ఆదివారం నర్సరావుపేటలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ పూజారి అవార్డును నర్సరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు చేతుల మీదుగా అందుకున్నారు కార్యక్రమంలో నర్సరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, కలెక్టరు, ఎస్పీ ఇతర అధికారులు పాల్గొన్నారు. దేవదాయశాఖ ఈఓ రామిరెడ్డి పూజారి గొట్టిపాళ్లకు అభినందనలు తెలిపారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ4 అమలు

ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

విశాలాంధ్ర- పెదకూరపాడు: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 విధా నం (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్) రాష్ట్ర అభివృద్ధికి కీలకంగా నిలు స్తుందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పీ4 విధానం ద్వారా ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న 10% మంది, అట్టడుగు స్థాయిలో ఉన్న 20% పేదలను దత్తత తీసుకుని, వారికి అన్ని విధాలుగా సహా యం చేయడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పేదల అభివృద్ధి కోసం పీ4 విధానాన్ని ప్రారంభించడం చంద్రబాబు దార్శనిక తకు నిదర్శనమన్నారు.

క్రీడాకారులకు ఉగాది పురస్కారాలు

విశాలాంధ్ర - మంగళగిరి : గుంటూరుకు చెందిన గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్, గ్లోబల్ మంత్లీ మ్యాగజైన్ వారు ఉగాదిని పురస్క రించుకొని ఉగాది క్రీడా పురస్కారాలను జిల్లాకు చెందిన శిక్షకులు సీనియర్ క్రీడాకారులు, క్రీడా ప్రోత్సాహకులకు ఉగాది క్రీడా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా మంగళగిరికి చెందిన విజేత స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షులు కోచ్ పీ వి ఎస్ బి సత్యనారాయణ, సభ్యులు డాక్టర్ కే శంకర్ రెడ్డి, కే రమేష్ లకు ఉగాది క్రీడ పురస్కారాలు దక్కాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాసా సీనియర్ మాజీ సైంటిస్ట్ చందు సాంబశివరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరి క్రీడాకారులకు సత్యనారాయణ చేసిన సేవలను కొనియాడుతూ, క్రీడా పురస్కారాన్ని అందజేసినట్లు చెప్పారు. సీనియర్ క్రీడాకారులు కే శంకర్ రెడ్డి కే రమేష్‌లను కూడా ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది చిగురుపాటి రవీంద్రబాబు గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్, గ్లోబల్ స్పోర్ట్స్ మ్యాగజైన్ ఫౌండర్, జి శివప్రసాద్, మోడ్రన్ పెంటా తలాన్ చీఫ్ కోచ్ గమిడి సాంబశివరావు పాల్గొన్నారు.

ఆదివాసులపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా పోరాడాలి

విశాలాంధ్ర - మంగళగిరి : ఆదివాసులపై జరుగుతున్న రాజ్య హింసకు వ్యతిరేకంగా పోరాడాలని, అదేవిధంగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో 2024 జనవరి నుండి పోలీసులు చేస్తున్న ప్రతి ఎన్‌కౌంటర్ బూటకపు ఎన్‌కౌంటర్ అని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా చంద్రశేఖర్ అభివర్ణించారు. మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ లో పౌర హక్కుల సంఘం సభ నిర్వహించారు. ఈ సభకు పౌర హక్కుల సంఘం గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే నాగూర్‌వలి అధ్యక్షత వహించారు. ఈ సభను ఉద్దేశించి చిలకా చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దాడులను వ్యతిరేకిస్తూ నిరసనలు తెలియజేయాలని ఆయన అన్నారు. కేవలం ద్రౌపది ముర్మ లాంటి వ్యక్తులను రాష్ట్రపతిగా చూపించి ఆదివాసులపై బూటకపు ప్రేమను ప్రకటిస్తూ కేంద్ర రాష్ట్ర డబల్ ఇంజన్ సర్కార్ హత్యలకు పాల్పడుతుందన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా గడువు విధిస్తూ సాయుధ బలగాలకు టార్గెట్ నిర్ణయిస్తూ ఆ అండతో బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు వెంటనే బేషరతుగా మావోయిస్టు లతో చర్చలు జరిపి కాల్పుల విరమణ మొదలు పెట్టాలని పౌర హక్కుల సంఘం డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు. చట్టబద్ధ పాలనకు ప్రభుత్వాలే ముందుకు రావాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక కార్యదర్శి పానుగోటి కృపాకర్ మాదిగ మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలను కల్పించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని నిలబెట్టుకోవడానికి ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభలో పౌర హక్కుల సంఘం నాయకులు కోటేశ్వరరావు, గోపీనాథ్, మంజు తదితరులు పాల్గొన్నారు.

జాస్తి వీరాంజనేయులుకు 'ఉగాది పురస్కారం'



విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఉగాది పండుగ సంద ర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఉగాది పురస్కారాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. కొన్నేళ్లుగా జాస్తి చేస్తున్న సామాజిక సేవను గుర్తించి ఏపీ ప్రభుత్వం ఆయనను సన్మానించి కృష్ణవేణి తల్లి షీల్డును బహూకరించింది. 2017వ సంవత్సరంలో కూడా ఉగాది పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వ శ్రమశక్తి అవార్డు ముఖ్యమంత్రి నుంచి అందుకున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ఏవి రాజమౌళి, ఎమ్మెల్యేలు, చైర్మన్లు ఉన్నారు.

దేవాలయానికి వెండి వస్తువుల బహుకరణ

విశాలాంధ్ర - తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకులు కాజా వెంకటేశ్వరరావు రమాదేవి దంపతులు గ్రామంలోని శ్రీ గంగా కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవాలయానికి ఒక లక్ష 35 వేల విలువచేసే వెండి నాగపడిగ, కిరీటాన్ని ఆలయ పూజారికి సోమవారం అందజేశారు. దాత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సుమారు 400 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ గంగ కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవాలయానికి నాగ పడిగ, కిరీటం ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కాశీ రాంబాబు, కాట్రగడ్డ ఆంజనేయులు, గ్రామ పెద్దలు వెంకటరెడ్డి, వెంకటేశ్వరరావు, అమ్మిశెట్టి శ్రీనివాస

రావు, కాజా సుబ్రమణ్యం, మహాలక్ష్మి అమ్మవారి గణేష్ యూత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.